ఎమ్మెల్యే ఇంటిపై దాడి అప్రజాస్వామికం



ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని పరామర్శించిన మాజీ జడ్పీ చైర్ పర్సన్, ఎమ్మెల్సీలు

మనోహరాబాద్, సెప్టెంబర్ 23: నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఇంటిపై దాడి చేయడం అప్రజాస్వామికమని మాజీ జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్‌రెడ్డి, యాదవరెడ్డి అన్నారు. సోమవారం శివ్వంపేట మండలం గోమారంలో ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు సాదు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దాడి సిగ్గుచేటు

చిలిపిచెడ్, సెప్టెంబర్ 23: ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ మండల నాయకుడు ఎంసీ విఠల్ డిమాం డ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడు తూ.. రాష్ట్రంలో ప్రజాపాలన కాదు, కాంగ్రెస్ నాయకులు గూండా రాజకీయం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన గూండాలపై వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

కుల బహిష్కరణ చట్ట వ్యతిరేకం

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ ఉదయ్‌కుమార్

మనోహరాబాద్, సెప్టెంబర్ 23: కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలని, కుల బహిష్కరణ చట్ట వ్యతిరేకమని కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్ అన్నారు. మనోహరాబాద్ మండలం గౌతోజిగూడెంలో సోమవారం సాయంత్రం గ్రామస్తులకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన కల్పించారు. గ్రామంలోఅందరినీ సమానంగా చూడాలన్నారు. రాజ్యాంగంలో పొందుపర్చిన హక్కులకు భంగం కలిగిస్తే శిక్ష తప్పదన్నారు. ప్రభుత్వ పరంగా ఎస్సీ, ఎస్టీ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గ్రామంలో జరిగిన ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో జయచంద్రారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు కావాలంటూ విద్యార్థుల నినాదాలు

పాఠశాల ఆవరణలో నినాదాలు చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

నిజాంపేట, సెప్టెంబర్ 23 : ఉపాధ్యాయులు కావాలంటూ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు నినాదాలు చేసిన ఘటన నిజాంపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం జరిగింది. ఈ పాఠశాలలో 230 మంది విద్యార్థులు చదువుతున్నారు. ముగ్గురు ఉపాధ్యాయులు ఉండడంతో విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని వారి తల్లిండ్రులు ఆందోళన చేపట్టారు. పూర్తిస్థాయిలో పాఠ్యాంశాలు కావడం లేదన్నారు. ఉన్నతాధికారు లు స్పందించి వెంటనే ఉపాధ్యాయులను ని యమించాలని కోరారు. లేనిపక్షంలో ధర్నా లు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు నవీన్, శ్రీధర్, ప్రభాకర్, ఆంజనేయులు, శ్రీనివాస్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

27న మహాగర్జనను జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న అజయ్‌కుమార్

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 23 : విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న హైదరాబాద్‌లోని ఇందిరపార్క్ వద్ద తలపెట్టిన ఎస్ఎఫ్ఐ విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 9 నెలలు గడుస్తున్నా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. విద్యార్థి మహా గర్జనకు విద్యార్థులు అధికసంఖ్యలో తరలి రావాలని కోరారు.

స్వచ్ఛతా హీ సేవలో భాగస్వాములు కావాలి

చెరువు వద్ద చెత్తను తొలిగిస్తున్న పారిశుధ్య సిబ్బంది

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 23: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసిన చెరువుల వద్ద పారిశుధ్య సిబ్బందితో పరిసరాలను శుభ్రపరిచి చెత్తను తొలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశుభ్రత కోసం వారంలో రెండు గంటల పాటు శ్రమదానం చేయాలని సూచించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే రోగాలు దరి చేరవన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మహేశ్, నాగరాజు, మహబూబ్, శ్రీనివాస్, శ్యామ్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

మెదక్ అర్బన్, సెప్టెంబర్ 23: ప్రమాదవశాత్తు గోసంద్రం చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రంలో జరిగింది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు.. మెదక్ పట్టణానికి చెందిన లాజిసింగ్ (30) కూలీ పని చేసుకొని జీవనం సాగిస్తుంటాడు. ఈ నెల 21న వినాయక నిమజ్జం తర్వాత ఇనుము ముక్కల కోసమని వెళ్లి తీసుకుంటుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మహిళలు అదనపు ఆదాయం పెంచుకోవాలి

మహిళలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీపీఎం మోహన్

శివ్వంపేట, సెప్టెంబర్ 23 : మహిళలు అదనంగా ఆదాయం పెంచుకోవడానికి ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మోహన్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన శివ్వంపేటలో మహిళా సమాఖ్య వార్షికోత్సవ మహాసభ అధ్యక్షుడు నవనీత ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. గతేడాది సాధించిన ప్రగతి వచ్చే ఏడాదికి కార్యాచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలనారు. అనంతరం సెప్టెంబర్ నెల పోషణ మాసం సందర్భంగా మహిళలతో పోషణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వర్‌గుప్తా, మండల వైద్యాధికారిణి సాయిసౌమ్యా, ఏపీఎం వెంకటేశ్వర్లు, సీసీలు, గ్రామ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, వీవోఏలు పాల్గొన్నారు.

ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టొద్దు
- ప్రజల నుంచి 148 దరఖాస్తులు స్వీకరణ
- కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ): ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ సోమవారం 148 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని తెలిపారు. అర్హత మేరకు సమస్యలు పరిష్కార దిశగా కృషి చేయాలని, పరిష్కారం కాని సమస్యలపై ప్రజలకు వివరిస్తూ ప్రజావాణిపై ప్రజలకు నమ్మకం కలిగేలా చూడాలన్నారు. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తుల వివరాలను తెలియజేశారు. ప్రజావాణిలో ధరణి-50, రుణమాఫీ-9, డబుల్ బెడ్ రూం ఇండ్లు 5 ఇతర సమస్యలు 84 మొత్తం 148 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, డీపీవో యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యాలయంలో..

పాపన్నపేట, సెప్టెంబర్ 23 : పాపన్నపేట రెవెన్యూ కార్యాలయంలో నూతనంగా సోమవారం ప్రజావాణి నిర్వహించారు. 12 భూసంబంధిత సమస్యలపై వినతులు వచ్చాయని పాపన్నపేట తహసీల్దార్ సతీశ్ తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలి

ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ అర్బన్, సెప్టెంబర్ 23: అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అదనపు ఎస్పీ మహేందర్ సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. శాంతి భద్రతలు పరిరక్షిస్తూ పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు.

ఫొటోగ్రాఫర్లకు పోటీలు

మెదక్, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ) : పపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రాఫర్లకు పోటీలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ రాహుల్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లాలోని చారిత్రాత్మక స్థలాలు, పర్యాటకం, ఏకో టూరిజం తదితర వాటిపై ఫొటోలు తీయాలన్నారు. ఈ ఫొటోలను 10×12 సైజ్‌లో తీసి డీఆర్‌డీవో (టూరిజం ఇన్‌చార్జి అధికారి)కు ఈ నెల 26న కలెక్టర్ కార్యాలయంలో అందజేయాలన్నారు. 27న కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫొటో ఎగ్జిబిషన్ ఉంటుందని తెలిపారు. ఉత్తమ ఫొటోలను ఎంపిక చేసి ఫొటోగ్రాఫర్లకు ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులు అందజేస్తామని తెలిపారు. మిగతా వివరాలకు డీఆర్‌డీవో కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

మెడికల్ కళాశాల ఏర్పాట్ల పరిశీలన

మెదక్ పట్టణంలోని పిల్లకొట్యాల్ లో ప్రభుత్వ వైద్య కళాశాల, ఏర్పాట్ల పనులను కలెక్టర్ రాహుల్‌రాజ్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాల సూపరింటెండెంట్‌కు పలు పూచనలు చేశారు. వైద్య కళాశాల మౌలిక సదుపాయాలు, 2024-25 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్టాత్మక ప్రణాళిక, చేసుకోవాలని కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంటప్రిన్సిపాల్ రవీందర్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ జడ్పీటీసీకి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మాజీ జడ్పీటీసీ మాధవిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 23: అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతున్న చిన్నశంకరంపేట మాజీ జడ్పీటీసీ మాధవిని సోమవారం మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పరామర్శించారు. మాజీ జడ్పీటీసీ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట పునీత్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు రాజు నాయకులు, లక్ష్మారెడ్డి స్వామి, రాజు తదితరులు ఉన్నారు.

ఎన్నికల హామీలను మరిచిన ప్రభుత్వం

మాట్లాడుతున్న శివంది సత్యం

రామాయంపేట, సెప్టెంబర్ 23: ప్రభుత్వం ఎన్నికల సమయంలో బీడీ కార్మికులకు ఇచ్చిన హామీలను మరిచిపోయిందని తెలంగాణ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివంది సత్యం పేర్కొన్నారు. సోమవారం రామాయంపేటలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం బీడీ కార్మికులకు పింఛన్లు పెంచుతామని, పీఎఫ్ లేకున్నా పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదన్నారు. ఇచ్చిన హామీలను వెంటను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమలతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్మికులకు నెలరోజుల పాటు పని కల్పించేలా చర్యలను చేపట్టాలన్నారు.

ఎస్టీయూ జిల్లా కన్వీనర్‌గా వినయ్

ఎస్టీయూ జిల్లా కన్వీనర్‌గా ఎన్నికైన వినయ్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 23: ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్టీయూ ప్రభుత్వంతో పోరాడి వారికి అండగా ఉంటుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య తెలిపారు. సోమవారం చిన్నశంకరంపేటలో మాట్లాడారు. ఎస్టీయూ నమస్తే ఉపాధ్యాయ మాసపత్రిక జిల్లా కన్వీనర్‌గా పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వినయ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం దీప్లా, ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శివప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా బాధ్యులు సతీశ్, నాగరాజు, కిషన్ రతన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ఏస్టీయూ సభ్యత్వం అందజేస్తున్న రాజగోపాల్‌గౌడ్

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 23: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మెదక్ పట్టణంతో పాటు మండలంలోని పలు పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవో 317 ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు కిష్టయ్య, అశోక్, ఎల్లం, అరుణ్, దిలీప్, దుర్గరాములు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులను సన్మానించిన నాయకులు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 23: పీఆర్‌టీయూ హవేళి ఘనపూర్ మండల కమిటీని ఎన్నుకొన్నారు. సోమవారం యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకొన్నారు. అధ్యక్షుడిగా సుభాశ్‌రెడ్డి, కార్యదర్శిగా నరేందర్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీనివాస్, కార్యదర్శిగా వెంకాగౌడ్, మహిళా కార్యదర్శిగా శృతి, మహిళా ఉపాధ్యక్షురాలిగా లావణ్యను ఎన్నుకొన్నారు.

గౌతాపూర్‌లో పారిశుధ్య పనులు షురూ..

పశువుల నీటి తొట్టిలో చెత్తను తొలిగిస్తున్న కార్మికుడు

చిలిపిచెడ్, సెప్టెంబర్ 23: మండల పరిధిలోని గౌతాపూర్‌లో పారిశుధ్య పనులు చేపట్టారు. సోమవారం నమస్తే తెలంగాణలో వచ్చిన పడకేసిన పారిశుధ్యం కథనానికి నర్సాపూర్ డీఎల్‌పీవో సాయిబాబా, ఎంపీడీవో ఆనంద్, ఎంపీవో శరత్‌రెడ్డి స్పందించారు. వెంటనే గ్రామ కార్యదర్శికి సమాచారం ఇచ్చి పారిశుధ్య పనులు చేయించాలని ఆదేశించారు. కార్యదర్శి శ్రావణి సింధూజ కార్మికులతో రోడ్డుపై వేసిన చెత్తను తొలిగించి, మురుగు కాల్వలను శుభ్రం చేయించారు.

చెత్తను తొలిగించేలా బాధ్యత తీసుకోవాలి

విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న వార్డు అధికారులు

రామాయంపేట, సెప్టెంబర్ 23 : ఎక్కడ చెత్త ఉన్నా అక్కడి నుంచి తొలిగించేలా బాధ్యత తీసుకోవాలని పట్టణ వార్డు అధికారులు సూచించారు. సోమవారం రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛతా హీ సేవపై అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, తడిపొడి చెత్త, నీటి నిల్వలు తదితర అంశాలపై వివరించారు. ఇంట్లోని చెత్తపై తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. అనంతరం పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్ఎం జయనిర్మల, వార్డు అధికారులు సైదయ్య, శివరాములు, కరుణాకర్, రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కళాశాల లెక్చరర్ల సంఘం కమిటీ ఎన్నిక

మల్లేశంను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, లెక్చరర్లు

రామాయంపేట, సెప్టెంబర్ 23: ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ల సంఘం జిల్లా కమిటీని ఎన్నుకొన్నారు. సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన లెక్చరర్ల సంఘం కార్యవర్గంలో జిల్లా కార్యవర్గ సభ్యుడిగా రామాయంపేటకు చెందిన సీనియర్ లెక్చరర్ మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ప్రిన్సిపాల్‌తో పాటు లెక్చరర్లు ఆయనను సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి, బాలప్రకాశ్, బాబురావు, బాలాగౌడ్, అశోక్‌గౌడ్, మస్తాన్, శ్రీశైలం, శ్రీదేవి, ఆంజనేయులు, యాదగిరి, సురేష్‌గౌడ్, మంగ తదితరులు పాల్గొన్నారు.

కారు బీభత్సం.. మూడు బైక్‌లు ధ్వంసం

మెదక్ అర్బన్, సెప్టెంబర్ 23: మెదక్ పట్టణంలో కారు బీభత్సం సృష్టించింది. దవాఖానలో పనిచేస్తున్న పోచమ్మను ఢీకొట్టడంతో పాటు పార్కింగ్‌లో ఉన్న 3 బైకులు ధ్వంసమయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు.. వెల్దుర్తి మండల పరిధిలోని దామరంచ గ్రామానికి చెందిన పోచమ్మ కొన్ని రోజుల నుంచి పట్టణంలోని ఆర్థోపెడిక్ దవాఖానలో ఆయాగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. ఆదివారం రాత్రి విధులు ముగిసిన తర్వాత బయటకు ఫోన్‌లో మాట్లాడుతుండగా మెదక్ బస్ డిపో నుంచి రాందాస్ చౌరస్తా వైపు వచ్చిన వేగంగా వచ్చిన కారు ఆమెను ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడింది. పార్కింగ్‌లో ఉన్న మూడు బైక్‌లను ఢీకొనడంతో ధ్వంసమయ్యాయి. మరో ఇద్దరు ప్రమాదం నుంచి తప్పుకున్నారు. కారు డ్రైవరు అజాగ్రత్తగా నడపడంతోనే ప్రమాదం జరిగిందని పోచమ్మ అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని సీఐ తెలిపారు.

టేబుళ్ల కొనుగోలుకు నగదు అందజేత

హెచ్ఎంకు నగదు అందజేస్తున్న సాయినాథ్ రావు

పాపన్నపేట, సెప్టెంబర్ 23: పాపన్నపేట మండల పరిధిలోని మల్లపేట గ్రామ ఉన్నత పాఠశాలకు టేబుళ్ల కోనుగోలు కోసం అదే గ్రామానికి చెందిన కరణం శివతేజ జ్ఞాపకార్థం ఆయన తండ్రి సాయినాథ్ రావు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మికి నగదును అందజేశారు. ఆయన వెంట మల్లపేట మాజీ సర్పంచ్‌బాపురెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

28న లోక్ అదాలత్

మెదక్ అర్బన్, సెప్టెంబర్ 23: జిల్లా న్యాయస్థానాల సముదాయంతో పాటు నర్సాపూర్ న్యాయస్థానంలో ఈ నెల 28న లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీ అయ్యే కేసుల్లో ఇరువర్గాలను పిలిపించి వాటిని పరిష్కరించేలా చూడాలన్నారు.

జీవో 1267ను సవరించాలి

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 23: ఉపాధ్యాయుల సర్దుబాటు నిబంధనతో ఈ నెల 20న ప్రభుత్వం జారీ చేసిన జీవో 1267ను సవరించాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేస్తే పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థుల వరకు ఏకోపాధ్యాయుడు పాఠశాలలను నడిపించడం సాధ్యం కాదన్నారు. ప్రాథమిక పాఠశాల సజావుగా పని చేయాలంటే తరగతికో ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఉండాలన్నారు.

అంబేద్కర్ భవనాన్ని మంజూరు చేయండి

నిజాంపేట, సెప్టెంబర్ 23: నిజాంపేటలోని మాల కులస్తులకు అంబేద్కర్ భవనం మంజూరు చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు చంద్రం డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవో రాజిరెడ్డి, తహసీల్దార్‌కు సురేశ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రావు స్పందించి మాల కులస్తుకు అంబేద్కర్ భవనం మంజూరు చేయాలని పేర్కొన్నారు.

జిల్లాలకు హైడ్రా విస్తరించాలి

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 23 : హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాల్లో హైడ్రా అమలు చేసి కబ్జాదారుల నుంచి చెరువులు, కుంటలను పరిరక్షించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రం మెదక్‌లోని మల్లంచెరువు, ఎదుల్ల చెరువు, పిట్లం చెరువు, బంగ్లా చెరువులు కబ్జాలకు గురయ్యాయన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

మోహన్‌రెడ్డికి ద్వితీయ బహుమతి

నర్సాపూర్, సెప్టెంబర్ 23: విమల సాహితీ సమితి ఇటీవల నిర్వహించిన మనసు మమత అనే అంశంపై కవితా పోటీలు నిర్వహించింది. ఈ పోటీల్లో నర్సాపూర్ పట్టణానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గుండం మోహన్‌రెడ్డికి ద్వితీయ బహుమతి లభించడంతో ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ జెల్దీ విద్యాధర్, గౌరవ సంపాదకులు శైలజ మిత్ర, గౌరవ సంపాదకులు, నిర్వహణ కమిటీ అడ్మిన్ డాక్టర్ రాధా కుసుమ, సంపాదకులు రోహిణి వంజారి, సహ సంపాదకులు మంజుల, సూర్య, కృష్ణవేణి పరాంకుశం, గౌరవ సలహాదారు మల్లెపోగు వెంకట లక్ష్మమ్మకు మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

వెంటనే కావలెను

★ వ్యవసాయ రంగంలో అనుభవం మరియు డ్రోన్ స్ప్రే యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించి ఒప్పించగలిగే నైపుణ్యం కలిగిన ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ప్రదేశం: సంగారెడ్డి, కామారెడ్డి, సం|| సెల్: 9032527297.

NTZ-334401

వెంటనే కావలెను

★ Small/Medium తరహా DGCA సర్టిఫికేట్ కలిగి ఉండి 1 సంవత్సరం అనుభవం కలిగిన అగ్రిడ్రోన్ పైలట్ కావలెను. విద్యార్హత: ఇంటర్మీడియట్/డిగ్రీ కలిగినవారు సంప్రదించండి. సెల్: 9032527297.

NTZ-334402

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్నీ గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

Telangana Today

FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

ప్రకటనల విభాగం సెల్: 80966 77655

సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663

సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658

పటాన్‌చెరు : 80966 77657